13



## పవిత్ర రంజాన్ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి

- జామ మసీదులో ఇఫ్తార్ విందు.. ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- పవిత్ర మాసంలో ఉపవాస దీక్షల ప్రాశస్త్యాన్ని కొనియాడిన ఎమ్మెల్యే


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

శనివారం | 7 మార్చి 2026 | 13 పేజీలు


ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విజయవంతం చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఎంపీ గోడం నగేష్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే 99 రోజుల పాటు అన్ని ప్రభుత్వ శాఖలు నిర్దేశించిన లక్ష్యాలను పక్కాగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య పనులు మెరుగుపరచడంతో పాటు ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు స్పందిస్తూ, ప్రజాప్రతి నిధుల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు.

# ప్రజాపాలనే లక్ష్యం.. ప్రగతికి బాటలు











- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగిరం చేయాలి
- కేంద్ర నిధులు గ్రామాభివృద్ధికే వినియోగించాలి
- విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- 99 రోజుల ప్రత్యేక కార్యచరణతో క్షేత్రస్థాయిలోకి
- సంక్షేమం పారిశుధ్యంపై ప్రత్యేక ఫోకస్
- ఎండకాలం తాగునీటి కష్టాలు రావొద్దు
- శానిటేషన్ ప్రతిజ్ఞ చేయించిన మంత్రి
- ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష
- అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

## ప్రజల ముంగిటకే పాలన..



11

- 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'ను ప్రారంభించిన మంత్రి గడ్డం వివేకానంద
- చెన్నూర్‌ను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం
- మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## కేసీఆర్‌ను కలిసిన బాల్క సుమన్



13

- ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేసిన బాల్కసుమన్‌ను అభినందించిన గులాబీ అధినేత

## పెన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లోనే పులి

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మండలంలోని పెన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు పులి టెన్షన్ పట్టుకుంది. పులి సంచారంతో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. నాలుగు నెలలుగా భీంపూర్‌లోని ఆయా గ్రామాల శివారుల్లో తరచూ పులి సంచరిస్తోంది. దీంతో ఎటువైపు నుంచి పులి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. పంటచేలకు వెళ్లేందుకు రైతులు, కూలీలు జంకుతున్నారు. నెలక్రితం గొల్లఘాట్ శివారులో పులి ఎద్దుపై దాడి చేసి హతమార్చింది. తాజాగా మళ్లీ గొల్లఘాట్ శివారులోని పంటచేలలో పులి సంచరిస్తున్నట్లు దాని పాదముద్రలు గుర్తించిన రైతులు తెలిపారు. నెలక్రితం పులి సంచరించడంతో ఆందోళనకు గురైన ప్రజలు అది వెళ్లిపోయిందనుకునేలోపే మళ్లీ రైతులకు పాదముద్రలు కనిపించాయి.

- మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి వచ్చిన పులి నాలుగు నెలలుగా ఇక్కడే తిష్ట
- తరచూ సంచరిస్తున్న బెబ్బులి
- భయాందోళనలో రైతులు, కూలీలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న అటవీ అధికారులు



11

## ఎస్టీపీపీలో నిబంధనల మేరకే యాష్ రవాణా

13

- ఎస్టీపీపీ వివిధ విభాగాల్లో 53 అవార్డులు..
- ప్లాంట్ అభివృద్ధిని ఓర్వలేని తప్పుడు ఆరోపణలు
- తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు
- విలేకరుల సమావేశంలో జీఎం నరసింహారావు..



ఎస్టీపీపీలో నిబంధనల మేరకే యాష్ రవాణా జరుగుతుందని ఎస్టీపీపీ జీఎం నరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్టీపీపీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాష్ డిస్పోజల్ ప్రక్రియ కార్పొరేట్ నిబంధనలు, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.








# ప్రజాపాలనే లక్ష్యం.. ప్రగతికి బాటలు

- 99 రోజుల ప్రత్యేక కార్యాచరణతో క్షేత్రస్థాయిలోకి
- సంక్షేమం పారిశుధ్యంపై ప్రత్యేక ఫోకస్
- ఎండకాలం.. తాగునీటి కష్టాలు రావొద్దు
- పెండింగ్ ఫైళ్లకు మోక్షం
- ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష..

**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను జిల్లాల్లో సమర్ధవంతంగా అమలు చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఆదేశించారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సీఎంఆర్ వ్యవహారంలో మిల్లర్ల నుంచి ధాన్యం రికవరీ, కేసుల పురోగతి, వంటి అంశాలపై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసంధించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను 10-15 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు నిరాసక్తతను



ప్రదర్శిస్తున్నారని, వాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారని, దీంతో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన అన్నారు. దీంతో బాధితులకు సకాలంలో సాంత్వన లభించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలతో పాటు కుల, నివాస, ఇతర అర్జీలను సకాలంలో ఆన్‌లైన్‌లో అందేలా చూడాలని చెప్పారు. బాసర సరస్వతీ ఆలయంలో అన్ని సేవలను ఆన్ లైన్ లో అందుబాటులోకి తేవాలని తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా, ప్రజా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంచాలని అన్నారు. జిల్లాలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, రోడ్ల భద్రత, సురక్షిత ప్రయాణానికి చర్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ, పిల్లల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, విద్య, యువత-క్రీడల అభివృద్ధి, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమాలను గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమన్వయంతో అమలు చేసి ప్రజలకు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు.




అనంతరం పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శాసనసభ్యులు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్ ఆయా నియోజకవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ధ్రువపత్రాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఆఖరి సఫర్ వాహనాన్ని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర అధికారులతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు కూడా సమావేశంలో పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### కుమ్రంభీం జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సమీకృత కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్. జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్నితగ్గించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్లే పారిశుధ్యం లోపించడమే కాకుండా పర్యావరణం పై తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. ప్రజలు బాధ్యతగా తీసుకుని చెత్తను రోడ్డుపై వేయకుండా మున్సిపల్, గ్రామ పంచాయతీ చెత్త కుండీలో..చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ దత్తారావు, ఆర్డీవో లోకేశ్వరరావు, డీడబ్ల్యూఓ భాస్కర్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, హార్టికల్చర్ అధికారి నదీమ్, వెటర్నరీ అధికారి సురేష్,. మత్స్యశాఖ అధికారి సాంబశివరావు తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ విద్యార్థుల ఆందోళన



**ఉట్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆందోళన చేసిన సంఘటన శుక్రవారం ఉట్నూర్ మండలంలో కేబీ కాంప్లెక్స్ వద్ద జరిగింది. కాలేజ్‌లో బోధిస్తున్న ఓ అధ్యాపకురాలు తమను నిత్యం అసభ్య పదజాలంతో దూషిస్తున్నారన్న కారణంగా కాలేజ్ ముందు విద్యార్థులు మండుటెండలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. హాస్టల్ లో ఉంటూ నిత్యం తమను ఆ అధ్యాపకురాలు మానసికంగా అసభ్య పదజాలంతో దూషిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు అధ్యాపకులు వేధించడంతో మానసికంగా ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. వెంటనే ఆ అధ్యాపకురాలు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఐటీడీఏ అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి సముదాయించి ఆందోళను విరమింపజేశారు.

## మహంకాళి జాతరకు కలెక్టర్‌కు ఆహ్వానం



### జాతర పోస్టర్లను ఆవిష్కరించిన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలోని స్వయంభు వెలసిన శ్రీ కనక దుర్గాదేవి, శ్రీ మహంకాళి దేవస్థానం ఆలయంలో జరగనున్న మహంకాళి జాతరకు జిల్లా కలెక్టర్ కె.హరితను ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ శుక్రవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర మహోత్సవ వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అర్చకుడు దేవర వినోద్ ఆలయ విశిష్టతతో పాటు జాతర కార్యక్రమాల వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. ఏప్రిల్ 2న శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, ఏప్రిల్ 3న మహంకాళి జాతర మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా బోనాలు, రథోత్సవం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు జాతరకు తరలివచ్చే అవకాశం ఉందని అర్చకుడు వివరించారు.



## గ్రామంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### మండల పంచాయతీ అధికారి భీమేష్

**కుభీర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

గ్రామాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం పంచాయతీ అధికారి భీమేష్ మండలంలోని విరేగాం, దావుజు నాయక్ గ్రామపంచాయతీలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నర్సరీలు, షగ్రిగేషన్ షెడ్, స్మశాన వాటికలను సందర్శించగా నర్సరీలో మొక్కలు నాటి వాటికి ప్రతిరోజు నీళ్లు పట్టించేలా చూడాలన్నారు. నర్సరీలో వివిధ రకాల పండ్లు పూల మొక్కలు నటించేలా చూడాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలను పక్కాగా అమలు చేయాలన్నారు. అక్కడినుండి గ్రామపంచాయతీ కార్యాలయన్ని సందర్శించి అధికారులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాథోడ్ సురేష్, జాదవ్ ప్రమీల పంచాయతీ కార్యదర్శులు సూర్య, కిరణ్‌లున్నారు.





## ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

**సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి**
**వీడియోకాన్ఫరెన్సులో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**మంచిర్యాల, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు ఇతర అధికారులతో కలిసి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, రెవెన్యూ మినహా 15 రోజుల కంటే ఎక్కువగా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని, ప్రతి కలెక్టరేట్, రెవెన్యూ, తహసిల్దార్ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్ సంబంధిత రిజిస్టర్ నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నివేదిక సమర్పించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, త్రాగునీటి పంపిణీ పై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. కలెక్టర్లు విద్య, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా సక్రమంగా చర్యలు తీసుకోవాలని, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలోని సిఎంఆర్ డెలివరీ బకాయిలు ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులకు జిల్లా స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సరైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 99 రోజులకు గాను ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈరోజు నుంచి పారిశుధ్య ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఈ- ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేయడం జరు గుతుందని, భూభారతిలో దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వివిధ స్థాయిలలో ఉన్న భవనాలు నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్న సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అమృత్‌కి సంబంధించి పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు దశల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగిందని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అటవీశాఖ అధికారి శివ్ ఆశీష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మధుకర్, డిప్యూటీ మేయర్ రమ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.



### కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ప్రారంభమైన ప్రగతి ప్రణాళిక

**కాగజ్‌నగర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని మున్సిపాలిటీ 18వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ షహీన్ సుల్తానా, వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక మార్చి 6 నుండి జూన్ 12, 2026 వరకు 99 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. 99 రోజుల పాటు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రశ్నాపత్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ప్రశ్నాపత్రాల భద్రతా ఏర్పాట్లను ఆయన తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ నుండి వివిధ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పేపర్ క్రాఫ్ట్ వర్క్ షాప్




**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఈకో క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పేపర్ క్రాఫ్ట్ వర్క్ షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సాయిని రాజశేఖర్, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్‌లో ఈకో క్లబ్ కోఆర్డినేటర్ కుమారి శాంతిషా ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, పర్యావరణ హిత పద్ధతులను ప్రోత్సహించడం, కాగిత పదార్థాలను వినియోగించి కళాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. వర్క్ షాప్ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల కాగితాలతో గ్రీటింగ్ కార్డులు, గోడకు వేలాడదీయే అలంకార వస్తువులు, పేపర్ బ్యాగులు, పూలు, వివిధ అలంకార నమూనాలు తయారు చేసే విధానాలను నేర్చుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తాము తయారు చేసిన పేపర్ క్రాఫ్ట్ నమూనాలను ప్రదర్శిస్తూ వాటి తయారీ విధానాన్ని ఇతరులకు వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల నిర్వాహకులు పేర్కొన్నారు.



### సర్పంచ్ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం

**వాంకిడి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బంబార గ్రామ పంచాయతీ కార్యాలయ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బంబార గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ స్వయంగా పర్యవేక్షిస్తూ పారిశుధ్య పనులు చేయించారు. గ్రామం శుభ్రంగా, పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ కృష్ణాజీ అన్నారు. ఉపసర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి ధర్మయ్య, పంచాయతీ సిబ్బంది, సాఫై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రొఫెసర్లు విద్యార్థులు ప్రతిజ్ఞ

**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన కార్యక్రమం శుక్రవారం ప్రారంభం అయ్యింది. కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్లు విద్యార్థులు కళాశాల సిబ్బంది ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రజాపాలన కోసం కళాశాలలో కమిటీలు వేసి 9 రోజుల కార్యక్రమం కార్యాచరణ రూపొందించారు. ఈ రోజు కార్యక్రమం గార్డెన్ పరిశుద్ధ పరిచి నివేదికలు సీసీకి సమర్పించారు. ఈ కార్యక్రమంలోఎన్సీసీ, ఎన్నెస్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం



**పెంబి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
పెంబి మండలం షెట్ పెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. నరసమ్మ చారిటబుల్ ట్రస్ట్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ నిర్వాహకులు, ఎలగందుల సాయి కృష్ణ, గూడూరు వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. దీనికి పరిసర గ్రామాలు రామ్ గూడ, జంగుగూడ, సఖి గూడా, యాపాల్ గూడా, రామ్ నగర్, నాయక్‌పోడ్ గూడా గ్రామాల ప్రజలకు వైద్యం అందించారు. సుమారు 300 మందికి శిబిరం ద్వారా ఉచిత వైద్య సహాయం, మందులు అందజేశారు. ఈ శిబిరంలో నిర్మల్ పట్టణానికి చెందిన శ్రీ ఆదిత్య మల్టీ స్పెషాలిటీ , సాధన న్యూరో సెంటర్, మైత్రి హాస్పిటల్ ,దంత వైద్యులు నితీష్ రాజా, చిత్ర మిషన్ కంటి దవాఖాన కంటి వైద్య సహాయకురాలు రెడ్డిమల్లలు వైద్య సహాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ విటల్, ఎస్సై పాల్గొన్నారు.



## నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి

**బెజ్జూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండలంలోని సలువుపల్లి గ్రామంలో కిచెన్ సెడ్డు నిర్మాణ పనులను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్డు పనుల పరిశీలనను చూసి నాణ్యతతో పనులు చేపట్టాలని, పెట్టాల్సిన కిటికీలు, దర్వాజలు సరైన పద్ధతిలో లేకపోవడంతో పాటు నాణ్యతతో కూడిన పనులు చేపట్టకపోవడంతో వాటిని వెంటనే తొలగించాలని సంబంధిత కాంట్రాక్టర్, కార్యదర్శికీ సూచించారు. కిచెన్ షెడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని నీరు సక్రమంగా అందించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని తెలిపారు. నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. నిబంధనల ప్రకారం పనులు చేపట్టకపోతే మళ్లీ గోడలను తొలగించి పునర్నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. కార్యదర్శి ఉన్నారు.

### ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో
## ప్రజాపాలన- ప్రగతి ప్రారంభం



**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం ఆసిఫాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం, పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడం, పారిశుధ్యం మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొజ్జుగూడలో ఇల్లు దగ్ధం

**నార్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం బొజ్జుగూడలో గురువారం రాత్రి అకస్మాత్తుగా ఇల్లు కాలి దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు ఉర్వేత సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి సమయంలో ఒక్కసారిగా ఇంట్లో మంటలు చెలరేగాయని దీంతో ఇల్లు పూర్తిగా ఖాళీ బూడిదైందని తెలిపారు. సామగ్రిలు, నిత్యావసర సరుకులు, కందులు, గోధుమలు, జొన్నలు, పప్పులు, డబ్బులు కాలినట్లు పేర్కొన్నారు. సుమారు ఐదు లక్షల పైన ఆస్తి నష్టం జరిగిందన్నారు. మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన అదుపులోకి రాలేదన్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ జాదవ్ సేవంత బాయి, మాజీ సర్పంచ్ సంతోష్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అందరినీ భాగస్వామ్యం చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నిర్దేశించిన అన్ని పనులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. పెండింగ్ ఫైల్స్ మొత్తం పరిష్కరించాలని తెలిపారు. రానున్న వేసవిలో



త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామసభలు నిర్వహించాలన్నారు. వైద్యారోగ్య శాఖకు నిర్దేశించిన అన్ని లక్ష్యాలు పూర్తి చేయాలని వివరించారు. అధికారులు ప్రభుత్వ వసతి గృహాల్లో భోజనం చేసి, నాణ్యత తనిఖీ చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తనిఖీలు చేయాలన్నారు. తప్పనిసరిగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ప్రజాప్రతినిధులకు ముందుగా అందించి, వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని అంశాలను పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, సిపిఓ జీవరత్నం, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, డీఈఓ భోజన్న, హౌసింగ్ పిడి రాజేశ్వర్‌లు పాల్గొనగా.. మండల కేంద్రాల నుంచి తహసిల్దార్‌లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంఈఓలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి ఎస్పీ ఆర్థిక సాయం

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
లింగాపూర్ మండలం మోతిపటర్ గ్రామానికి చెందిన ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో హోం గార్డ్‌గా పనిచేస్తున్న పోవర్ దంజి (42) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు అంత్యక్రియల కోసం రూ. 10,000 తక్షణ సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. 2006లో హోం గార్డ్‌గా చేరిన దంజి నిబద్ధతతో విధులు నిర్వర్తించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.





### అదనపు కలెక్టర్‌ను కలిసిన
## మున్సిపల్ చైర్‌పర్సన్

**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పూలమొక్కను అందజేసి, శాలువాతో సత్కరించారు. పట్టణ అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో అదనపు కలెక్టర్ తమవంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ సమావేశం పట్టణ అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని ఆశిస్తున్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి



**లక్ష్మణచందా, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ఎంపీడీవో రాథోడ్ రాధ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకు కార్యక్రమంలో భాగంగా లక్ష్మణ్ చందా మండల కేంద్రంతో పాటు నర్సాపూర్ డబ్ల్యు కనకాపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు నిరంతరం జరగాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పొడి చెత్త తడి చెత్త వేరు చేసే ట్రాక్టర్లకు అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే లక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని శుక్రవారం దేవి ఆలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓస కవిత రాజు నర్సాపూర్ డబ్ల్యూ సర్పంచ్ మల్లేష్ యాదవ్ కనకాపూర్ సర్పంచ్ సింగం రాజ్యలక్ష్మి వెంకటరాజ్ మండల పంచాయతీ అధికారి నసీరుద్దీన్ గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల వార్డు సభ్యులు యూత్ సభ్యులు ప్రజలు వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

### వండర్ లాండ్ ఉచిత ఎంట్రీని
## సద్వినియోగం చేసుకోవాలి




**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ వండర్ లాండ్‌లో ఆదివారం రోజున యూట్యూబర్స్ మరియు ఇంస్టాగ్రామ్ ఇన్ఫ్లెన్సర్స్ కి ఫ్రీ యాక్సెస్ ప్రొవైడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ లో వారు మాట్లాడారు. నిర్మల్‌లో నెలకొల్పబడిన నిర్మల్ వండర్ ల్యాండ్ కి విచ్చేసి ఫ్రీ వాటర్ ఆతిథ్యాన్ని స్వీకరించి కంటెంట్ క్రియేట్ చేయండి అంతేగాక మీ యొక్క యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్‌లో అప్లోడ్ చేయాలని నిర్మల్ వండర్ లాండ్ యాజమాన్యం తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ కత్తి కిరణ్, చలనచిత్ర కళాకారుల సంఘం అధ్యక్షులు ఆడిచర్ల రాజు, హరిహర ఈవెంట్స్ సాయి, ప్రముఖ యూట్యూబ్ కమలాకర్, రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సిఓఈ విద్యార్థులు



**బెల్లంపల్లి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 సాఫ్ట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ తెలిపారు. ఎస్జీఎఫ్ జోనల్ లెవెల్ పోటీలు బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో డిసెంబర్ 9 నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో మంచిర్యాల జిల్లా తరపున ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. మహబూబాద్ పట్టణంలోని సాక్రీడ్ హాట్ హై స్కూల్ నీలికొండలో ఈనెల7 తారీఖు నుంచి 9 వ తారీకు వరకు రాష్ట్రస్థాయి అండర్ 14 సాఫ్ట్బాల్ పోటీలు విద్యార్థులు పాల్గొంటారనీ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు డి.విశ్వతేజ, పి. రిసేంద్ర వర్మ, జి సుశాంత్, ఏ . శ్రీ హర్షవర్ధన్, ఎస్, సంకిత్ సాయి, డి. చైతన్య ఎస్. విజయ్ చంద్ర, ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ విజయ సాగర్, వైసీ ప్రిన్సిపాల్ గోపి, సీనియర్ అధ్యాపకులు దశరథం, కొండలరావు అభినందించారు. మంచిర్యాల డీసీఓ రమా కళ్యాణి ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

**జన్నారం, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం బొమ్మన రోడ్డు వద్ద జన్నారం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా నిధులు నిర్వహిస్తున్న ఎం శ్రీనివాస్ (42) విధుల్లో భాగంగా బైక్ పై పెట్రోలింగ్ వెళ్లిన శ్రీనివాస్ అదుపుతప్పి కింద పడి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి 108 సమాచారం అందించిన వెంటనే హుటాహుటిగా వచ్చిన అంబులెన్సు సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది జుమీ జీ రమేష్ పైలట్ గంగాధర్ ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.






## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'

# అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను ఉమ్మడి జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలుపై ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సాధించాలని, మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలని తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, సిఎంఆర్ వ్యవహారంలో మిల్లర్ల నుంచి ధాన్యం రికవరీ, కేసుల పురోగతి వంటి అంశాలపై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని తెలిపారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసంధానం చేయాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను 10-15 రోజుల్లో పరిష్కరించాలని, అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, వారి పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలని, దీనితో బాధితులకు సకాలంలో సాంత్వన లభిస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు కుల, నివాస, ఇతర అర్జీలను నిబంధనలకు లోబడి పరిశీలించి సకాలంలో ఆన్‌లైన్‌లో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాసర సరస్వతీ ఆలయంలో అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తేవాలని, బాసర ఐఐఐటిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా, ప్రజా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 2 సంవత్సరాల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంచాలని అన్నారు. జిల్లాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, రోడ్ల భద్రత, సురక్షిత ప్రయాణానికి చర్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ, పిల్లల భద్రత, డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమాలు, విద్య, యువత-క్రీడల అభివృద్ధి, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమన్వయంతో, ప్రజలను భాగస్వాములను చేస్తూ ఫలితాలు కనిపించేలా పని చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## జన్నారం ఎస్ఐ అనూష బదిలీ

**జన్నారం, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ఎస్ఐ గొల్లపల్లి అనూష బదిలీ అయ్యారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. జన్నారం నుంచి ఎస్ఐ అనూషను రామగుండం కమిషనరేట్‌కు బదిలీ చేశారు. ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.

### రొటీగూడలో పశువుల

## గర్భకోశ నివారణపై అవగాహన

**జన్నారం, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

పశు గణాబివృద్ధి సంస్థ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, మరియు పశు సంవర్ధక మరియూ వైద్య శాఖ జన్నారం మండలం ఆద్వర్యంలో రోటీగూడ గ్రామ పంచాయతీలో పాడి పశువులకు గర్భ కోశ వ్యాధి నివారణ మరియు చికిత్సలకు ఉచితంగ చికిత్స మరియు మందులు, నట్టల నివారణ మందులు, పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గోపాల్, ఉపసర్పంచ్ సత్తయ్య, జిల్లా గోపాల మిత్ర సూపర్వైజర్ రవి, రమేష్, రాజన్న, వైద్య సిబ్బంది కిషన్, సాగర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఉమేష్, ఫీడ్ బజార్ మేనేజర్ రాజేందర్ జన్నారం పాల్గొన్నారు. ఫీడ్ బజార్ సహకారంతో పాడి పశువులకి ఉచితంగా దాణా పంపిణీ చేయడం జరిగింది. ఇట్లు మండల పశు వైద్య అధికారి. కస్తూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలి

### విశ్వజన కళా మండలి జాతీయ అధ్యక్షులు మాస్టార్‌జి



**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

జై భీమ్ సేన, మానవ హక్కుల పరిరక్షణ సంఘం తెలుగు ఉమ్మడి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ప్రత్యేక సబ్జెక్టులుగా పాఠ్యాంశములలో చేర్చాలని డిమాండ్ తో దేశవ్యాప్తంగా 5 లక్షల కిలోమీటర్లు భారతదేశ రాజ్యాంగ పాఠ్యాంశ రథయాత్రలో భాగంగా శుక్రవారం రోజు నిర్మల్ కు చేరుకున్నారు. భారత రాజ్యాంగ రథయాత్ర నాయకులకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు మెమోరాండం సమర్పించడం జరిగింది. టీఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాస్టర్ జి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాలలో సబ్జెక్టులుగా చేర్చాలని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో రథయాత్ర ద్వారా ప్రయాణిస్తూ కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామనీ అన్నారు. అనంతరం గోడ ప్రతులను కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు రాజ్యాంగం అంజన్న, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్, జాతీయ కమిటీ సలహాదారులు మిడనల నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సలహాదారులు ఎర్ర అలెగ్జాండర్ ప్రభు, రాష్ట్ర కమిటీ మహిళా అధ్యక్షురాలు ఆవుల ఎస్తేరు రాణి, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు సన్మానం

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఎం ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్‌లను మున్సిపల్ యూనియన్ కార్మిక సంఘం నాయకులు, మున్సిపల్ సిబ్బంది శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు చైర్మన్, వైస్ చైర్మన్‌లతో మాట్లాడుతూ... కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే ఇతర మున్సిపాలిటీల్లో అమలవుతున్న సౌకర్యాలను ఇక్కడ కూడా వర్తింపజేయాలని విన్నవించారు. దీనిపై చైర్మన్, వైస్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, కార్మికుల సమస్యలను కౌన్సిల్ సమావేశంలో



చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పెరిక శ్రీకాంత్, అధ్యక్షులు మాట్ల రాజు, కార్యదర్శి తోట సమ్మయ్య, కోశాధికారి బాబురావు, ఉపాధ్యక్షులు సిహెచ్ శంకర్, ప్రభాకర్, సాగర్, ఇస్తారి, సహాయ కార్యదర్శులు సంధ్య, చెన్నూరు లక్ష్మి, బాలేష్, కమిటీ సభ్యులు నారాయణ, జగ్గారావు, అశోక్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### నిర్మల్ జిల్లా విద్యుత్ శాఖ

## అధికారిగా జాదవ్ సుభాష్

**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

జిల్లా విద్యుత్ శాఖ అధికారిగా జాదవ్ సుభాష్ శుక్రవారం నియమితులయ్యారు. ఇక్కడ జిల్లా అధికారిగా పనిచేసిన సలిరాం నాయక్‌ను బదిలీ చేసి అదిలాబాద్‌లో పనిచేస్తున్న జాదవ్ సుభాష్ పదోన్నతి ద్వారా ఇక్కడికి బదిలీ చేయడంతో ఈయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అధికారికి పట్టణ ఏడిఈకె శ్రీనివాసరావు విద్యుత్ శాఖ ఉద్యోగులు అభినందించారు.

### డిగ్రీ కళాశాలలో

## స్వచ్ఛతా కార్యక్రమం

**కాగజ్‌నగర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం కళా శాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు తొలిదశలో పది రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రతీ రోజు అమలు చేయ నున్నట్లు పేర్కొన్నారు. కార్యాచరణలో భాగంగా కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయడంతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మినరసింహం అకడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్, ఐక్యుఎసి కో ఆర్డినేటర్ డా.ఇ.శారద అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతంగా నిర్వహించాలి

**- వీడియోకాన్ఫరెన్సులో మంత్రి జూపల్లి కృష్ణారావు**
**- అధికారులతో నిర్మల్ కలెక్టర్ అభిలాష సమీక్ష**

**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావు , ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఎంపీ గోడం నగేష్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై సన్నాహక సమావేశం లో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో మెరుగ్గా అందాలన్న ఉద్దేశ్యంతోనే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు, అన్ని ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని వివరించారు. పెండింగ్ లో ఉన్న ఫైల్స్ లను పరిష్కరించాలని పేర్కొన్నారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.

**అధికారులతో నిర్మల్ కలెక్టర్ అభిలాష సమీక్ష...**

మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన అనంతరం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులన్నీ ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యారోగ్య కార్యక్రమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన, అరైవ్ అలైవ్ కార్యక్రమం, తదితర కార్యక్రమాలన్నీ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సంయుక్త



భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణను స్వయంగా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, నిర్మల్, భైంసా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, షిండే ఆనంద్ రావు పటేల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో ప్రజాపాలన
# ప్రగతి ప్రణాళిక ప్రారంభం

**బెల్లంపల్లి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతిరమేష్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రజాపాలనా - ప్రగతి ప్రణాళిక 99 మొదటిరోజు కార్యక్రమను ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి మాట్లాడారు. 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం సాగుతుందన్నారు. ప్రణాళిక బద్ధంగా పట్టణాన్ని అభివృద్ధిపరిచే ముఖ్య ఉద్దేశంతోటే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు మానవహారం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 1,7, 25 వార్డుల్లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులను ప్రారభించారు. ఈ కార్యక్రమములో బెల్లంపల్లి మున్సిపల్ కమీషనర్ జె సంపత్, వైస్ చైర్మెన్ రాగంశెట్టి సత్యనారయణ, కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు, మెప్మ, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్లాకోమాపై నర్సింగ్ విద్యార్థులకు అవగాహన

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ప్రజల్లో కంటి ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి కాసులు (గ్లాకోమా) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ.పద్మలత, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జ్ ఈ.పద్మ ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.ప్రవీణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ అనంతుల్లా విజయ హాజరై మాట్లాడారు. నీటి కాసులు వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రారంభ దశలోనే లక్షణాలను గుర్తించడం, కంటి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నీటి కాసుల లక్ష



ణాలు, ప్రమాద కారకాలు, నివారణ పద్ధతుల గురించి ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే శాశ్వత దృష్టి లోపాన్ని నివారించవచ్చని వైద్యులు సూచించారు. ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# సీపీఎస్ ఉద్యోగులు వివరాలు తెలపాలి



**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలోని డీడీవో లందరికి తెలియపరుచునది ఏమనగా తమ పరిధిలో గల సీపీఎస్ ఉద్యోగుల డెమోగ్రాఫిక్ డిటైల్స్ లో మొబైల్ నెంబర్, పాన్ కార్డ్ నెంబర్ బ్యాంకు అకౌంట్, నామినీ వివరాలు చూసుకోవాలని జిల్లా ట్రెజరీ అధికారి సరోజ తెలిపారు. పైన తెలిపిన మొదలగునవి సరిగా ఉన్నాయా లేదా సరిచూసుకుని డీడీవో లాగిన్ లోనే ఈ వెసులుబాటును కల్పించారని వివరించారు. పై వివరాల కోసం సంబంధిత డీడీఓ CRA NSDL PROTEAN SITE లోకి వెళ్లి యూసర్ ఐడి ఎశీఇ లో డీడీఓ రిజిస్ట్రేషన్ నంబర్ తో రెండు సున్నాలు(00) జోడించి పాస్ వర్డ్ రీసెట్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత ట్రెజరీఅధికారులను సంప్రదించి పరిష్కరించు కోవాలన్నారు.



# బాసర 'ట్రిపుల్ ఐటీ' సెగ

**మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు**
**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు**
**ఆమ్ ఆద్మీ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ రాము గౌడ్**

**ముథోల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసరలోని రాజీవ్ గాంధీ విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ)లో విద్యార్థులపై జరుగుతున్న వేధింపులు, వివక్ష చర్యలపై ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు గురువారం ఫిర్యాదు చేసింది. విద్యార్థులపై అన్యాయంగా చర్యలు తీసుకుంటున్నారని, వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవా లని పార్టీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్ విజ్ఞప్తి చేశారు. వర్సిటీలో జరుగుతున్న నిధుల దుర్వినియోగం అధికార దూషణ వివక్ష వంటి వాటిపై గళమెత్తిన విద్యతో నాయకుల జీవితాలతో చలగటం ఆడుతున్నారని తక్షణమే అధికారులపై చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. పోలీసుల వేధింపులపై ఆరోపణలు బాసర ట్రిపుల్ ఐటీ వద్ద గత కొంతకాలంగా విద్యార్థులు తమ సమస్యలపై శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, వర్సిటీ డీఎస్పీ రాజేష్ విద్యార్థులను బెదిరించడం, వేధించడం చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా డీఎస్పీ వ్యవహారం ఉందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్పీ రాజేష్ వైఖరిపై మానవహక్కుల అధికారులను తో ప్రత్యేకంగా చర్చలు జరిపినట్లు బుర్ర రాము గౌడ్ తెలిపారు. కళాశాల కు సంబంధించిన విషయాల్లో డీఎస్పీ అదొక చొరవ చూపడం, విద్యార్థులను విచారణ పేరుతో గుణాలు గంటలు వే యించడం, విద్యార్థి నాయకులకు ప్రత్యేకంగా సెక్యూరిటీలను నియమించి వాళ్లను సాధారణ దుస్తుల్లో ఇంటివరకు ఫాలో చేయించడం చూస్తుంటే విద్యార్థుల ప్రాణాలకు భవిష్య త్తుకు నష్టం వాటిల్లెలాగా ఉందని అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇలాంటి వికృతి చర్యలు చేయడం వలన విద్యార్థులు బహుశా ఆత్మకు పాల్పడుతున్నారని ఇం దుకు గాను బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పేదల సొంతింటి కల సాకారం

**దోప్టాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం**
**జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**బేల, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బేల మండలం దోప్టాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుల ఇళ్ల వద్ద రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం చేయించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. "పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం ద్వారా ఎందరో సామాన్యుల సొంతింటి కల సాకారం అవుతోందని, కొత్త ఇళ్లలో లబ్ధిదారులు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైద్య విద్య అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలి
- సమాజానికి సేవలు అందించాలి
- పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ








**మంచిర్యాల, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలలలో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు రేఖ, జగతీ దేవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. నిధుల నుండి 2 బస్సులు, డి.ఎంఎఫ్‌టి. నిధుల నుండి 1 బస్సు మొత్తం 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి వైద్య విద్య అభ్యసిస్తున్నారని, వైద్య విద్య అనేది ప్రత్యేకమైనదని తెలిపారు. చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఉన్నత చదువులు అభ్యసించి ఆదర్శంగా నిలవాలని, ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ అందించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, బెల్లంపల్లి, రేచిని ఇతర ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలు, ఇతర అభివృద్ధి కొరకు అనుమతులు పొంది పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తూ అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు నిలుపడం ద్వారా రైల్వే శాఖకు ఈ ప్రాంతం నుండి అధిక ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని పటిష్టపరిచి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులు ఏకాగ్రతతో, చిత్తశుద్ధితో చదివి దేశంలో మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని, ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని, తద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థుల కొరకు త్వరలోనే స్పోర్ట్స్ కిట్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల కొరకు నూతన శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 1 వేయి మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య విద్య కొరకు అవసరమైన తరగతి గదులు, ల్యాబ్, మెటీరియల్, ఫ్యాకల్టీ ఇతర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన బస్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వరుసగా జరిగిన పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల కారణంగా ఆలస్యం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య విద్య ఎంతో ఖర్చుతో కూడుకుందని, అర్హత గల విద్యార్థులకు ప్రభుత్వం విద్య అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య విద్యను పూర్తి చేసి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ఓడి శ్రీకాంత్, ఎడి. తులసీదేవి, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ ఆలయం వద్ద బోరు బావికి మరమ్మతులు

**పెంచికల్‌పేట, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అగర్‌గూడ గ్రామ దేవత పోచమ్మ ఆలయం సమీపంలో ఉన్న బోర్ బావి చెడిపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి రాజు ఆధ్వర్యంలో బోర్ బావిని మరమ్మతు చేయించారు. బోర్ బావి రిపేరింగ్ పూర్తిచేయడంతో ఆలయానికి వచ్చే భక్తులు మరియు గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని స్థానికులు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించిన సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణ

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని బజార్‌వాడిలో శుక్రవారం పారిశుధ్య పనులను మున్సిపల్ వైస్‌చైర్మన్ అహ్మద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఇందులో భాగంగా ప్రతి వీధిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. రోడ్లు ఊడుస్తున్న కార్మికులతో నేరుగా మాట్లాడిన ఆయన, వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామని, పారిశుధ్య విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజిద్, సమద్, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శిని కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

**ఆసిఫాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రేను ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన పబ్లిక్ స్కూల్స్‌ను ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కోరారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నందున విద్యాభివృద్ధి, పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## గజదొంగ చౌహాన్ రవిపై పీడీ యాక్ట్

- రవిపై ఆయా జిల్లాల్లో 26 దొంగతనాల కేసులు - ఉత్తర్వులను జారీ చేసిన జిల్లా కలెక్టర్
- చర్లపల్లి జైలుకు తరలించిన మావల పోలీసులు - తీరు మారకుంటే చర్యలు తప్పవని హెచ్చరిక



**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా మావల ప్రాంతానికి చెందిన అలవాటుగా గృహ చోరీలకు పాల్పడుతున్న చౌహాన్ రవి (34) పై తెలంగాణ ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) చట్టం కింద జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేసినట్లు మావల సీఐ కర్రె స్వామి తెలిపారు. మావల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ఆ ఉత్తర్వులు అమలు చేశారు. నిందితుడు చౌహాన్ రవి కెఆర్కే కాలనీ, మావల. ఇతను అలవాటుగా దొంగతనాలకు పాల్పడే వ్యక్తిగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్ జిల్లాలతో పాటు వరంగల్, రామగుండం, రాచకొండ కమిషనరేట్ పరిధిలో కూడా అనేక కేసుల్లో పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైంది. 2023 నుండి 2025 మధ్య కాలంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇళ్ల చోరీలు, దుకాణాల దొంగతనాలు కలిపి మొత్తం 18 కేసుల్లో నిందితుడు పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. బెయిల్‌పై విడుదలైన తరువాత 2025 మే నుండి జూలై మధ్య కేవలం 9 వారాల్లోనే ఆదిలాబాద్ జిల్లాలో మరో 8 ఇళ్ల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. మావల, జైనాథ్, ఇచ్చోడ, ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళాలు పగులగొట్టి ఇళ్లలో చోరీలు చేయడం, దుకాణాల షట్టర్లు ఎత్తి నగదు అపహరించడం వంటి ఘటనల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు కలిపి లక్షల రూపాయల ఆస్తి అపహరించినట్లు తెలిపారు. ఇళ్లలో ఎవరూ లేని సమయాలను గమనించి, పూజలు, వేడుకలు లేదా ఇతర కార్యక్రమాలకు వెళ్లిన కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని ఇనుప రాడ్లతో తాళాలు పగులగొట్టి చోరీలు చేసినట్లు విచారణలో బయటపడింది. నిందితుడు ఆర్య హన్మంత్ దేవకర్, మార్కూలే అనిల్ తదితరులతో కలిసి గ్యాంగ్‌గా పనిచేసినట్లు తెలిపారు. ఇంతకుముందు అనేకసార్లు అరెస్టై జైలుకు వెళ్లినా, బెయిల్‌పై విడుదలైన వెంటనే మళ్లీ చోరీలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతకు భంగం కలిగిస్తున్నాడని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ భావించి పీడీ యాక్ట్ కు సిఫార్సు చేసి, నిర్బంధం విధించినట్లు తెలిపారు. నిందితుడు చౌహాన్ రవిని ఆదిలాబాద్ జిల్లా జైలు నుండి హైదరాబాద్ చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు తెలిపారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణ భూమి పూజ

**కాగజ్‌నగర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్ఆర్ఓ కాలనీలో శుక్రవారం వైభవంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ పున: నిర్మాణ పనుల భూమి పూజ నిర్వహించారు. శ్రీమద్ ఉభయ వేదాంత ప్రవర్త ఆచార్యులు, అనంతశ్రీ విభూషిత త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవింద క్షేత్రంగా ఈ ఆలయానికి నామకరణం చేశారు. ఆలయ నిర్మాణానికి వివిధ పార్టీల నేతలు, వ్యాపారాలు ముందుకు వచ్చారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# పల్లె ముంగిటకే 'స్పెషలిస్ట్' వైద్యం!

- నేరడిగొండలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణా రావు
- రిమ్స్ నిపుణులతో గ్రామాల్లోనే మెరుగైన చికిత్స
- సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు
- ఉచితంగా మందులు,అవసరమైతే రిమ్స్‌కు రెఫర్
- పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కలెక్టర్ రాజర్షి షా

**నేరడిగొండ, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యులతో కూడిన మెరుగైన చికిత్సను వారి ఇంటి ముంగిటకే చేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన 'స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గతంలో స్పెషలిస్ట్ వైద్యం కావాలంటే గ్రామీణులు పట్టణాలకు పరుగులు తీయాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం రిమ్స్ నుంచి ఆరుగురు నిపుణులైన వైద్యులను నేరుగా పల్లెలకే పంపిస్తోందని పేర్కొన్నారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్, క్యాన్సర్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఇక్కడ ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన బాధితులకు రిమ్స్‌లో మెరుగైన చికిత్స అందేలా ఏర్పాట్లు చేస్తామని, ఇటువంటి శిబిరాలను ప్రతి నెలా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించి ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వైద్య సేవల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించేది లేదని మంత్రి జూపల్లి హెచ్చరించారు. "ప్రతి విభాగం అధిపతి ఉదయం రాగానే బయోమెట్రిక్ వేయడంతో పాటు, వాట్సాప్ ద్వారా తమ హాజరు రిపోర్ట్ చేయాలన్నారు. సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. అలాగే బోథ్, ఇంద్రవెల్లి ప్రాంతాల్లో త్వరలోనే డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. అనంతరం "ఆరోగ్యమే మహాభాగ్యం" అని పేర్కొంటూ.. ప్రజలు జొన్న రొట్టెలు, పప్పు వంటి పోషకాహారం తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని, డయాలసిస్ సెంటర్ల ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. మండలాల వారీగా ముందస్తు ప్రణాళికతో ఈ క్యాంపులను నిర్వహిస్తున్నామని, ప్రతి రోగి ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేసి ఫాలోఅప్ చేస్తున్నామని వివరించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే టీబి బాధితులకు కిట్లను అందజేశారు. కార్యక్రమానికి ముందు మంత్రికి కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాథోడ్ నరేందర్, అధికారులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మి వాడలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను మంత్రి అభినందించి, వారికి నూతన వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం ద్వారా అనేక కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతుందని తెలిపారు. కొత్త ఇంటిలో లబ్ధిదారులు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అటవీ అధికారుల అదుపులో వేటగాళ్లు



**పెంచికల్‌పేట, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అటవీ ప్రాంతంలో కరెంట్ తీగలతో వేటాడిన ఘటనను అటవీ శాఖ అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. హోలీ పండుగ సందర్భంగా అటవీ ప్రాంతాల్లో ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్న సిబ్బందికి కాళీమాత గుడి సమీపంలోని పెద్ద వాగు ప్రాంతంలో వేట జరిగిన ఆనవాళ్లు కనిపించాయి. గతంలో నేరాల్లో పాల్గొన్న అప్పా జీ శ్రీనివాస్ ఇంటిపై పెంచికల్‌పేట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అస్మా ఆధ్వర్యంలో మార్చి 5న సోదాలు నిర్వహించారు. సోదాల్లో ఇంట్లో వండిన అడవి పంది మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో అప్పాజీ శ్రీనివాస్ అతని అన్నలు అప్పాజీ బుచ్చన్న (ఎల్లూరు), అప్పాజీ గణపతి (పెంచిక ల్పేట) కలిసి మార్చి 4న పెద్దవాగు సమీపంలోని చేనులో కరెంట్ తీగలు వేసి అడవి పందిని వేటాడినట్లు తేలిం ది. వేటాడిన మాంసాన్ని మధ్యవర్తులకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. అడవి జంతువులను వేటాడడం, వాటి మాంసాన్ని కొనుగోలు చేయడం లేదా విక్రయించడం అటవీ చట్టం ప్రకారం నేరమని అధికారులు హెచ్చరించారు.



## మండల పరిషత్ కార్యాలయంలో శుభ్రత

**వాంకిడి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక వాంకిడి మండల పరిషత్ కార్యాలయంలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో పాటిల్ జ్యోత్స్న ఆధ్వర్యంలో కార్యాలయంలో పేరుకుపోయిన పనికిరాని పాత ఫైళ్లు, రికార్డు లను గుర్తించి శుభ్రపరచి క్రమ బద్ధీకరించారు. ముఖ్యమైన పత్రాలను శుభ్రంగా సర్దివేసి భద్రతా చర్యలతో ఇనుప పెట్టెలలో భద్రపరిచారు. కార్యాలయంలో అవసరమైన సామగ్రిని సక్రమంగా ఏర్పాటు చేసి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జావీద్, ఉపాధి హామీ ఏపీఓ శ్రావణ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీడియోలు చూసిన ఇద్దరిపై కేసు

**తాంసి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
చైల్డ్ పోర్న్, అసభ్యకర ఫొటోలు, వీడియోలు చూసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తాంసి పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వడ్డాడి గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులు అసభ్యకర ఫొటోలు వీడియోలు చూస్తూ ఇతరులకు షేర్ చేశారు. కాగా, స్టేట్ ఇం టెలిజెన్స్ సమాచారం మేరకు రూరల్ సీఐ ఫణీందర్ ఆధ్వ ర్యంలో ఎస్సై జీవన్ రెడ్డి విచారణ చేపట్టారు. విచారణలో నిందితులు అసభ్యకర ఫొటోలు, వీడియోలు షేర్ చేసినట్లు తేలగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణీందర్ తెలిపారు.

## పులిమడుగు వంతెన నిర్మాణానికి భూమి పూజ

**వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**




**ఉట్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండలంలోని పులిమడుగు వద్ద ఉన్న ఇరుకు వంతెన వద్ద నూతన వంతెనను నిర్మాణానికి ప్రభుత్వం రూ.4.50కోట్లు కేటాయించింది. శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఈ వంతెన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రూ.4.50 కోట్లతో నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణం పూర్తిగా నాణ్యతతో నిర్మించాలని, ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అంతటా రోడ్లు, భవనాలు, వంతెనలు ప్రజల సౌకర్యార్థం త్వరతిగతిన నిర్మిస్తూ అభివృద్ధికి అడుగులేస్తున్నమన్నారు. అంతకుముందు కాంట్రాక్టర్, ఇంజనీర్ లకు నిర్మాణ పనులపై పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచరోని చెరువు భూముల ఆక్రమణలు తొలగింపు

**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణ మండలం కంచరోని చెరువు శిఖం భూముల ఆక్రమణలు అధికారులు తొలగించారు. చెరువు శిఖం భూముల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లాట్ లు ఏర్పాటు చేసి విక్రయించే ప్రయతం చేయగా, సమాచారం అందుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఆ ప్రదేశానికి వెళ్లి ఆక్రమణలు తొలగించారు. అక్కడ వేసిన మొరం తీసివేశారు.



# నవ్విస్తూ.. టెన్షన్ పెడుతుంది!



గతేడాది 'కోర్ట్', 'దండోరా' సినిమాలతో విజయాలందుకున్నారు నటుడు శివాజీ. ఇప్పుడు హీరోగా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' చిత్రంతో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. విజయవంతమైన '#90'స్' వెబ్‌సిరీస్ తర్వాత ఆయన.. ఈటీవీ విన్ కలిసి చేసిన సినిమా ఇది. సుధీర్ శ్రీరామ్ తెరకెక్కించారు. ఈ చిత్రం ఈరోజు ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో గురువారం 'ఈనాడు సినిమా'తో ముచ్చటించారు శివాజీ. "ఈ సినిమా నవ్విస్తుంది.. టెన్షన్ పెడుతుంది.. గిలిగింతలు పెడుతుంది.. ఆఖరికి ఓ మంచి అనుభూతితో అందర్నీ థియేటర్ నుంచి బయటకు పంపిస్తుంది. కుటుంబ సమేతంగా కలిసి చూడదగ్గ చిత్రమిది. దీన్ని ప్రేయసితో కలిసి చూస్తే పెళ్లయ్యాక తన పరిస్థితి ఎలా ఉంటుందన్నది ప్రియుడికి అర్థమవుతుంది (నవ్వుతూ). దాదాపు 20ఏళ్ల తర్వాత నేను.. లయ కలిసి చేసిన సినిమా ఇది. ఈ తరానికి బాగా కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ప్రస్తుతం డబ్బు సంపాదన విషయంలో భార్యా-భర్త ఎలా ఆలోచిస్తున్నారు.. వారి ఆలోచనల్లోని వైరుధ్యాలేంటి.. పిల్లలు ఎలా ఉంటున్నారు.. ఇలాంటి అంశాలన్నింటినీ దీంట్లో స్పృశించాం. ఇది ఆద్యంతం బోలెడన్ని భావోద్వేగాలతో నిండి ఉంటుంది. మనందరి జీవితాల్లోని కొన్ని పాత జ్ఞాపకాల్ని గుర్తు చేస్తుంది. జీవితంలో ఓ అనుకోని సమస్య ఎదురైతే తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఓ మధ్యతరగతి వ్యక్తి ఎంత దూరం వెళ్తాడు.. ఆ సమస్యని వాళ్లంతా ఎలా ఎదుర్కొంటారు.. ఆ తర్వాత వాళ్ల ప్రయాణాలు ఎలా సాగుతాయి అన్నది ఆసక్తికరంగా చూపించాం". "నా దృష్టిలో ఇదొక కామన్ మ్యాన్ సినిమా. 'కోర్ట్'లోని మంగపతి.. 'దండోరా'లోని శివాజీ పాత్రల్లాగే ఇందులో నేను పోషించిన పాత్ర కూడా ఓ మ్యాజికల్ మెసేజ్‌ను అందిస్తుంది. వాస్తవాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. ఇదొక కొత్త జానర్ సినిమా. ఈ స్క్రిప్ట్ విన్నప్పుడు దీన్ని వేరే నిర్మాతలైతే సరిగ్గా న్యాయం చేస్తారా.. లేదా అనిపించింది. అందుకే ఈటీవీ విన్ లాంటి సెన్సిబుల్ ఓటీటీ అండతో.. నా అనుభవాన్ని ఉపయోగించుకుంటూ దీన్ని నేనే స్వయంగా నిర్మించాలనుకున్నా. అంతే తప్ప ఏదో డబ్బు సంపాదించేయాలన్న లక్ష్యంతో ఈ సినిమా నిర్మించాలనుకోలేదు. దీంట్లో మా పాత్రలన్నీ టైటిల్‌కు తగ్గట్లే ఉంటాయి. ఒకరు సాంప్రదాయంగా ఉంటే... ఇంకొకరు సుప్పనాతితనంతో ఉంటారు. ఇంకొకరేమో సుద్దపూసలా కనిపించే దొంగ. ఇలా ప్రతి పాత్ర గమ్మత్తుగా ఉంటుంది. అందుకే ఈ స్క్రిప్ట్ వినగానే 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అనే టైటిల్ పెట్టాలని ఫిక్స్ అయ్యా. ఇది కచ్చితంగా అందరికీ మంచి కిక్ ఎక్కించే సినిమాలాగే ఉంటుంది. రామోజీరావు అంటే అభిమానం, ఈటీవీ పట్ల ఎంతో కృతజ్ఞత ఉంది. వాళ్లు నాకు కంబ్యాక్‌లో నటుడిగా మంచి లైఫ్‌నిచ్చారు. ఈ సినిమా విజయవంతమైతే ఇదే కలయికలో దీని నుంచి మరో చాప్టర్ తీసుకురావాలన్న ఆలోచన ఉంది". "నాకు దర్శకత్వం చేయాలన్న ఆలోచనలేమీ లేవు. నేను నటుడిగా ఓ కథను ఎలా పండించొచ్చన్నది చేసి చూపించ గలను కానీ, సొంతంగా కథనైతే తయారు చేయలేను. రీఎంట్రీ నుంచి నటుడిగా నేను సాగిస్తున్న ప్రయాణం చాలా సంతృప్తికరంగా ఉంది. ఇప్పుడొస్తున్న ఈ విజయాలన్నింటినీ ఓ కానుకలా భావిస్తూ.. ఎక్కడా పొగరు తలకెక్కించుకోకుండా చాలా బాధ్యతాయుతంగా సినిమాలు చేయాలనుకుంటున్నా. ఇప్పుడొచ్చిన ఈ పేరును పోగొట్టుకోకూడదనుకుంటున్నా. ప్రస్తుతం ప్రేక్షకులు మంచి కథలు, సినిమాల్ని మాత్రమే కోరుకుంటున్నారు. అందుకే డబ్బులు కన్నా ముఖ్యంగా అలాంటి మంచి కథల్ని, పాత్రల్నే చేయాలనుకుంటున్నా. పాతతరం నటుల్లా ప్రేక్షకుల్లో గుర్తుండిపోవాలని ఉంది. నేను ప్రస్తుతం 'ఎపిక్', 'లెనిన్', 'ప్రేమకు నమస్కారం' తదితర చిత్రాల్లో నటిస్తున్నా. మరికొన్ని కథలు చర్చల దశలో ఉన్నాయి".

# వెంకటేష్ క్రేజీ కాంబోలో 'ఏకే47'



తెలుగు సినీ పరిశ్రమలో ఆసక్తికరమైన కాంబినేషన్లు ఎప్పుడూ ప్రత్యేకమైన అంచనాలను తీసుకువస్తాయి. అలాంటి కాంబినేషన్లలో ఇప్పుడు ఎక్కువగా చర్చకు వస్తున్నది డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్, హీరో వెంకటేష్ కలయిక. ఇప్పటికే పలుమార్లు రచయితగా వెంకటేష్ సినిమాలకు పని చేసిన త్రివిక్రమ్, దర్శకుడిగా మాత్రం ఆయనతో ఇప్పటివరకు సినిమా చేసింది లేదు. అందుకే ఈ కొత్త ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లోనూ, ట్రేడ్ వర్గాల్లోనూ మంచి ఆసక్తి నెలకొంది. ఈ మూవీకి ఆదర్శ కుటుంబం ఏకే47 అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను మేకర్స్ ఫిక్స్ చేశారు. టైటిల్ వినగానే ఇదొక సాధారణ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనిపించినా, త్రివిక్రమ్ ఈ కథను పూర్తిగా భిన్నమైన శైలిలో ప్రెజెంట్ చేయబోతున్నారని తెలుస్తోంది. కథ నిర్మాణంలో ప్రత్యేకమైన ట్విస్టులతో ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఆయన ప్లాన్ చేసినట్టు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్స్ ముందుగా ప్లాన్ చేసిన ప్రకారమే ఎలాంటి ఆలస్యం లేకుండా సాగుతున్నట్టు సమాచారం. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా సినిమాను విడుదల చేయాలనే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సమ్మర్ నుంచి సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలను ప్రారంభించే అవకాశముందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఆదర్శ కుటుంబం కథ విషయానికి వస్తే, త్రివిక్రమ్ ఈ కథను రెండు విభిన్న టోన్లలో తీసుకెళ్తున్నట్టు సమాచారం. మొదటి భాగం మొత్తం ఫ్యామిలీ ఎమోషన్స్, సరదా సంభాషణలతో నిండిన ఫ్యామిలీ డ్రామాగా సాగుతుందని అంటున్నారు. అయితే ఇంటర్వెల్ వద్ద వచ్చే భారీ ట్విస్టు కథ దిశనే మార్చేస్తుందని, ఆ తరువాత సినిమా యాక్షన్ మోడ్‌లోకి వెళ్లేలా ప్లాన్ చేశారని టాక్ వినిపిస్తోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు యాక్షన్ ఎలిమెంట్స్ జోడించడం త్రివిక్రమ్ స్టైల్‌లోనే ప్రత్యేకంగా ఉండబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్న శ్రీనిధి శెట్టి కూడా సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారారు. కేజీఎఫ్ సిరీస్ తర్వాత ఆమెకు వచ్చిన క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌కు మరింత హైప్ ఏర్పడింది. మరోవైపు త్రివిక్రమ్ రాసే డైలాగ్స్, వెంకీ నోట వింటే అదెలా ఉంటుందనే ఎగ్జైట్‌మెంట్ కూడా ఆడియన్స్ లో కనిపిస్తోంది. అంతేకాదు, తన గత సినిమా గుంటూరు కారంకు వచ్చిన మిక్స్డ్ రెస్పాన్స్‌ను దృష్టిలో పెట్టుకుని ఆయన ఈ సినిమాను చాలా ప్రెస్టీజియస్ గా తీసుకుని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. దానికి తోడు త్రివిక్రమ్ తర్వాత సినిమా అయిన గాడ్ ఆఫ్ వార్ ను పాన్ ఇండియా స్థాయిలో ప్లాన్ చేస్తున్న నేపథ్యంలో ఆయనకు ఏకే47 రిజల్ట్ కీలకమైంది. ఈ సినిమా సూపర్ హిట్ అయితే ఆ ప్రాజెక్టుకు మంచి బూస్టప్ గా మారే అవకాశముంది.



# హీట్ పెంచుతున్న నిధి

టాలీవుడ్ యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ నిధి అగర్వాల్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత క్లిష్ట దశను ఎదుర్కొంటోంది. వరుసగా భారీ ప్రాజెక్టులలో నటిస్తున్నప్పటికీ, ఈ 'ఇస్మార్ట్' భామకు కాలం కలిసి రావడం లేదు. గత ఏడాది పవన్ కళ్యాణ్ సరసన అత్యంత ప్రతిష్టాత్మకమైన 'హరి హర వీరమల్లు' కోసం నిధి ఎంతో కష్టపడింది. కానీ, ఆ సినిమా ఫలితం ఆమెకు ఆశించిన బ్రేక్ ఇవ్వలేకపోయింది. ఆ తర్వాత రెబల్ స్టార్ ప్రభాస్ సరసన 'ది రాజాసాబ్'లో నటించినా, బాక్సాఫీస్ వద్ద ఆ చిత్రం కూడా నిరాశనే మిగిల్చింది. ప్రస్తుతం నిధి అగర్వాల్ చేతిలో చెప్పుకోదగ్గ ఒక్క పెద్ద ప్రాజెక్ట్ కూడా లేదు. దీంతో తన కెరీర్‌ను మళ్లీ గాడిలో పెట్టేందుకు అమ్మడు సరికొత్త ప్రయత్నం చేస్తోంది. తన పూర్తి ఫోకస్‌ను సోషల్ మీడియాపై పెట్టి నిత్యం గ్లామరస్ ఫోటోషూట్లు చేస్తూ మేకర్స్ దృష్టిని ఆకర్షించేందుకు ప్లాన్ వేసింది. తన అందచందాలతో నెట్టింట హీట్ పెంచుతూ ఫాలోయింగ్‌ను పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా.. నిధి షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వైట్ కలర్ డ్రెస్ ధరించి తన అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన ఫోజులు కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా థైస్ చూపిస్తూ ఆమె ఇచ్చిన బోల్డ్ ఫోజులు, కొన్ని ఫోటోలలో మరీ క్లోజప్‌గా ప్రైవేట్ పార్ట్స్ కనిపించేలా ఉన్న యాంగిల్స్ నెట్టింట పెద్ద చర్చకు దారితీశాయి. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు నిధి అందాన్ని పొగుడుతూ రెడ్ హార్ట్, ఫైర్ ఎమోజీలతో కామెంట్ బాక్స్‌ను నింపేస్తుంటే.. మరికొందరు మాత్రం ఆమెపై విమర్శలు గుప్పిస్తున్నారు. "సినిమా ఛాన్సుల కోసం మరీ ఇంతలా తెగించాలా?" అని కొందరు ఘాటుగా ప్రశ్నిస్తుండగా, గ్లామర్ ఫీల్డ్‌లో ఇదంతా కామన్ అని ఆమె అభిమానులు సపోర్ట్‌గా నిలుస్తున్నారు. ఏదేమైనా, నిధి అగర్వాల్ షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి.

# 'మీథేన్' వెలికితీతకు సన్నాహాలు!

- ప్రాణహిత, గోదావరి తీరాల్లో కోల్‌బెడ్ మీథేన్
- ఉత్పత్తికి బిడ్ వేయాలని సింగరేణిని కోరిన కేంద్రం
- కసరత్తు చేస్తున్న కంపెనీ ఉన్నతాధికారులు
- విజయవంతమైతే ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఉపాధి అవకాశాలు..



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ప్రాణహిత, గోదావరి నదుల పరీవాహకంలో భవిష్యత్తో కోల్‌బెడ్ మీథేన్ వెలికితీతకు సన్నాహాలు మొదలయ్యాయి. దేశ వ్యాప్తంగా 33 బ్లాక్‌ల్లో మీథేన్ వాయువు ఉత్పత్తి చేసేందుకు సన్నద్ధం అవుతుండగా.. రాష్ట్రంలో బొగ్గు లభ్యత ఉన్న ప్రాణహిత, గోదావరి నదుల పరీవాహకంలో వెలికితీతకు రంగం సిద్ధమవుతోంది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో విస్తరించిన ప్రాణహిత, గోదావరి నదుల తీరాల్లోని భూ పొరల్లో అపారమైన సహజ వనరులు ఉన్నాయి. ఇక్కడి భూమి పొరల్లో బొగ్గు నిక్షేపాలతో పాటు పలు వాయువుల మిశ్రమం ఉన్నాయి. వీటిలో వాణిజ్యపరంగా వినియోగించే మీథేన్‌ను ఉత్పత్తి చేసేందుకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా బిడ్‌లో పాల్గొనాలని కోరింది. ఇప్పటికే దామోదర్‌లోయ జార్ఖండ్, పశ్చిమబెంగాల్లో ఉత్పత్తి జరుగుతోంది. తెలంగాణ పరిధిలో సింగరేణి కంపెనీని బిడ్‌లో పాల్గొనాలంటూ ఆహ్వానించింది. దీంతో సింగరేణి కంపెనీ ఈ మేరకు కసరత్తు చేస్తోంది. 130 ఏళ్లుగా బొగ్గు ఉత్పత్తిలో అపార అనుభవం ఉన్న సింగరేణి బొగ్గు ఉత్పత్తి, రవాణా, థర్మల్, సౌరవిద్యుత్ ఉత్పత్తిలో రంగాలకు విస్తరిస్తోంది. ఈ క్రమంలో సహజ వాయువును వెలికితీసేం దుకు కూడా ఏర్పాట్లు చేస్తోంది. గత నెలలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల మంత్రిత్వ శాఖ అధికారులతో సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి సమావేశమై చర్చించారు. ఈ మేరకు మూడు బ్లాక్‌ల్లో మీథేన్‌ను వెలికి తీసే ప్రక్రియలో పాల్గొనేందుకు సింగరేణి కంపెనీ ఆసక్తి ఉన్నట్లు వెల్లడించారు. కార్బన్, హైడ్రోజన్ అణువులతో ఏర్పడిన మీథేన్ గాలికంటే తేలికైన వాయువు. భూమి పొరల్లో కోల్ బెడ్ మీథేన్(సీబీఎం) స్థితిలో అంటే బొగ్గు పొరల్లో నే మీథేన్ వాయువు నిక్షిప్తమై ఉంది. రాష్ట్రంలో మొత్తం 19 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేర విస్తరించి ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటిలో కొత్తగూడెం ఏరియాలో 2 బిలియన్ క్యూబిక్ మీటర్లు, ములుగు జిల్లాల్లో కలిపి మొత్తం 12 బిలియన్ క్యూ బిక్ మీటర్లు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి బ్లాక్ పరి ధిలోనే 5 బిలియన్ క్యూబిక్ మీటర్లు ఉన్నట్లు అంచనా. గుర్తించిన చోట్ల భూమి లోపలి వరకు రంధ్రాలు చేసి నీటిని పంపిస్తూ బయటకు మీథేన్ వచ్చేలాడీ వాటరింగ్ ప్రక్రియతో చేస్తారు. బయటకు వెలువడిన ఆ వాయువును అవసరమైన పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సీఎన్జీ (కంప్రెస్ట్ నేచరల్ గ్యాస్) కేంద్రాలకు అనుసంధానిస్తూ వాడ కంలోకి తెస్తారు. సహజ వాయువుగా పిలిచే మీథేన్‌ను దేశ అవసరాల్లో వినియోగం పెంచాలనే లక్ష్యంగా ఉంది. దేశంలో పలు పరిశ్రమల్లో అమ్మోనియా వంటి రసాయనాల తయారీలో మీథేన్ ముడిసరు కుగా వాడుతున్నారు. ఇంధనం గానూ, విద్యుత్ ఉత్పత్తిలోనూ ఉపయోగిస్తున్నారు.

# చుక్కల దుప్పిని హతమార్చిన ముగ్గురిపై కేసు



వేమనపల్లి, మార్చి 6 (ప్రభాత సమాచారం)

వేమనపల్లి మండలంలోని కేతనపల్లి గ్రామ శివారు ఆటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చి, చుక్కల దుప్పిని చంపిన ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు నీల్వాయి ఎఫ్ఆర్వో హఫీజుద్దీన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కేతనపల్లి గ్రామానికి చెందిన అనుమల్ల సంతోష్, పెరగాని రాజ్కుమార్, బొడ్డున శ్రీకాంత్ అటవీ శివారు ప్రాంతంలో గురువారం విద్యుత్ తీగలు అమర్చి, చుక్కల దుప్పిని హతమార్చారు. అధికారులకు సమాచారం అందడంతో పాత నేరస్తుడు రాజ్కు మార్ను అదుపులోకి తీసుకొని, శుక్రవారం విచారణ చేపట్టారు. దుప్పిని హత మార్చినట్లు ఒప్పుకున్నారు. నీల్వాయి కుడి కాలువలో పడేసిన దుప్పి చర్మం, కాళ్లు, తలను స్వాధీనం చేసుకొని నిందితులపై అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఆర్వో తెలిపారు. మిగతా ఇద్దరు సంతోష్, శ్రీకాంత్ పరారీలో ఉన్నారని, వారిని పట్టుకుంటామన్నారు. నీల్వాయి రేంజ్పరిధిలో వేటగాళ్లు వన్యప్రాణులను విద్యుత్ తీగలు అమర్చి హతమారుస్తుండడంతో నీల్వాయి ఎస్ఐ జగదీశ్వర్రెడ్డి, విద్యుత్, అటవీ శాఖ సిబ్బంది శుక్రవారం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలి పారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## చికిత్స పొందుతూ హోంగార్డు మృతి

సిర్పూర్ (యూ), మార్చి 6 (ప్రభాత సమాచారం)



సిర్పూర్ (యూ) పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పని చేస్తున్న పవార్ దంజీ (44) వారం క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పవార్‌దంజి వారం క్రితం విధులు ముగించుకొని లింగాపూర్ మండలంలోని మోతిపటార్ లో గల తన సొంత ఇంటికి బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్ర మంలో సేవదాస్‌నగర్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో తలకు బల మైన గాయమైంది. కాగా, ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించి, వైద్యం. అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య సరోజ, కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. తక్షణ సాయం. అందించినట్లు కుమ్రం భీం ఎస్పీ నితికా పంత్ తెలిపారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వారికి జరిమానా

కాగజ్‌నగర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)

పట్టణానికి చెందిన పద్మ. చంద్రగిరి సుజాత గతంలో దేశీదారు అమ్ముతూ పట్టుబడగా, వారిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. శుక్రవారం మళ్లీ దేశీదారు అమ్ముతూ పట్టుబడడంతో కేసు నమోదు చేసి, కాగజ్‌నగర్ తహసీల్దార్ మధుకర్ ఎదుట బైండోవర్ చేశారు. కాగా, వారికి రూ.60 వేల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు.

## చింతలమానేపల్లి మండలంలో ట్రాక్టర్ చోరీ

చింతలమానేపల్లి, మార్చి 6 (ప్రభాత సమాచారం)

చింతలమానేపల్లి మండలంలోని డబ్బా ఎకోడ్ వద్ద ఓ వ్యక్తి ఇంటి పని కోసం మూడు ట్రాక్టర్లు, ఓ బ్లేడ్ ట్రాక్టర్ వెళ్లాయి. గురువారం రాత్రి వరకూ పనులు చేసి, సదరు ఇంటి వద్ద నిలిపి ఉంచారు. శుక్రవారం ఉదయం ఇంటి యజమాని చూడగా, రెండు ట్రాక్టర్లు కనిపించలేదు. వెంటనే యజమానులకు ఫోన్ చేసి, సమాచారం ఇచ్చారు. వారు వచ్చి చూడగా ఊరికి సమీపంలో పల్లె ప్రకృతి వనం వద్ద ఓ ట్రాక్టర్ కనిపించింది. కౌటాల మండలం గరుడుపేటలోని బిట్టుపల్లి బ్రహ్మయ్యకు చెందిన మహీంద్రా ట్రాక్టర్ దొంగతనానికి గురైనట్లు గుర్తించి, వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కౌటాల సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ నరేశ్ విచారణ చేపట్టారు. దొంగ అర్ధరాత్రి చాకచక్యంగా మొదట 2:30 గంటలకు ఓ ట్రాక్టర్‌ను దొంగిలించాడు. లైట్లు లేక ఊరి సమీపంలో పల్లె ప్రకృతి వనం వద్ద గుంతలో ఇరుక్కుపోయింది. దాన్ని వదిలేసి, బ్రహ్మయ్యకు చెందిన ట్రాక్టర్‌ను పట్టుకొని వెళ్లినట్లు సీసీ కెమెరాల ఆధారంగా పోలీ సులు గుర్తించారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేసి గాలింపు చేపట్టినట్లు సీఐ తెలిపారు. కడంబా మార్గంలో కాగజ్‌నగర్ సమీపానికి వెళ్లి ఆచూకీ లభించకుండా పారిపోయినట్లు పేర్కొన్నారు.

## అదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మార్చి 10న మెగా జాబ్ మేళా

ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లా పోలీస్‌ల ఆధ్వర్యంలో.... మార్చి 10 తేదీన నిర్వహించబోయే మెగా జాబ్ మేళా కు పలు ముఖ్య పట్టణాల నుండి వివిధ కంపెనీల నుండి... ప్రతినిధులు రాబోతున్నారని... నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని... జాబ్ మేళా లింక్ ను జిల్లాలోని ప్రతి స్టేషన్ పరిధిలో ఆ స్టేషన్ల ఎస్ఐల ద్వారా, పోలీస్ సిబ్బందిచే, పత్రికల ద్వారా,ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని... జాబ్ మేళా లింక్ ఓపెన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని, మార్చి 10 తేదీన మీ దగ్గర ఉన్న సర్టిఫికెట్స్ వెంట తీసుకుని రావాలని... ముఖ్యంగా ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులు ఇంత చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సంపాదించి వారి వారి కుటుంబ పరిస్థితిని మార్చుకునేందుకు చక్కటి వేదిక అని ... ఆదివాసి సంఘాల నాయకులు, గ్రామాల పటేళ్లు ,పెద్దలు ఈ జాబ్ మేళా పై దృష్టి సారించి వారి వారి గ్రామాలలోని నిరుద్యోగ యువతీ యువకులను జాబ్ మేళాకు వచ్చేలా చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు.





## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

### కాంగ్రెస్ సర్కారుపై పోరుకు
### నేటి నుంచి రైతుల సంతకాల సేకరణ
### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదిలాబాద్ లోని బీఆర్ఎస్ కార్యాలయంలో రైతు భరోసా నిధుల విడుదలకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి కోసం రైతులు సంతకాల సేకరణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో ఈ నెల 7 నుంచి చేపట్టే సంతకాల సేకరణపై చర్చించారు. శని వారం ఆదిలాబాద్ రూరల్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ సంతకాలను సేకరిస్తారని చెప్పారు. అధికా రంలోకి రాకముందు సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పేరిట రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తామని చెప్పి రెండేళ్లయినా ఎలాంటి ఉలుకు పలుకు లేదని జోగు రామన్న మండిపడ్డారు. ఈ నెల 16 నుంచి అసెంబ్లీ సమావే శాల్లో ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలనే డిమాండ్‌తో రైతుల వద్ద నుంచి సంతకాల సేకరణ చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల మంది రైతులున్నాయని, నియోజకవర్గంలో 60 వేల వరకు రైతులు వ్యవసాయంపై ఆధా రపడి జీవిస్తున్నారని తెలిపారు. వారికి పెట్టుబడి సాయం అందించాలని బీఆర్ఎస్ తర పున డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రత్యేక ప్రొఫార్మతో వచ్చే బీఆర్ఎస్ నాయకులకు గ్రామాల్లో రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రౌతు మనోహర్, నాయకులు ప్రహ్లాద్, రాజు, లింగారెడ్డి, నారాయణ, దాసరి రమేశ్, జగదీశ్, గంద్రత్ రమేశ్, సతీశ్ పవార్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే పాలన









- 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'ను ప్రారంభించిన మంత్రి గడ్డం వివేకానంద
- చెన్నూర్‌ను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం
- మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**చెన్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)** ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్ కుమార్, 3వ వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న పైళ్ల క్లియరెన్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయడం జరుగుతుందని, వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్లు, మరుగు కాలువలు, త్రాగునీటి కొరకు బోర్ వెల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుకు 15 లక్షల రూపాయల చొప్పున అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నగర అభివృద్ధి, డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్ నిధుల ద్వారా చెన్నూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసి మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యులను చేయడం జరుగుతుందని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. చెన్నూర్‌లో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అందరిచే ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు. చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో 50 లక్షల రూపాయల నిధులతో ఫంక్షన్ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ కవి దేవరావుకు సారస్వత పరిషత్ పురస్కారం



**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన కవి, సాహితీవేత్త, చరిత్ర పరిశోధకుడు తుమ్మల దేవరావుకు ప్రతిష్టాత్మక డాక్టర్ బీఎన్ శాస్త్రి ధర్మ నిధి పురస్కారం వరించింది. తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో భాష, సాహిత్యం, చరిత్ర రంగాల్లో విశేష కృషి చేస్తు న్నవారికి ఏటా ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తుండగా ఈసారి దేవరావు ఎంపికైనట్లు పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య వెల్లడించారు. 17న హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాంగణంలోని దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారం అందజేయనున్నారు. ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన, డాక్టర్ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో రూ.5వేల నగదు, జ్ఞాపిక, శాలువా, ప్రశంసాపత్రాన్ని దేవరావుకు ప్రదానం చేయనున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూనే పాతికేళ్లుగా దేవరావు చరిత్ర పరిశోధనలో నిరంతరం కృషి చేస్తున్నారు. కన్నడ, తెలుగు, ఉర్దూ, ఫారసీ భాషలకు చెందిన 17 శాసనాలను వెలుగులోకి తెచ్చి చారిత్రక అధ్యయనానికి తోడ్పడ్డారు. తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం భాషా సాంస్కృతిక శాఖ ఉత్తమ పరిశోధన పురస్కారం, సినారె కళాపీఠం జాతీయ పురస్కారం, రంజని కుందుర్తి, ఎక్రే, కవిసంధ్య, గుర్రం జాషువా, విమల శాంతి, గిడుగు రామమూర్తి పంతులు జాతీయ అవార్డులు ఆయనకు లభించాయి. తాజాగా ఆయనకు ధర్మనిధి పురస్కారం దక్కడంతో పలువురు సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అఖరి సఫర్ వాహనం ప్రారంభం

**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)** పట్టణంలో ముస్లీం మైనార్టీల అంత్యక్రియల కోసం మున్సిపాలిటీ ద్వారా రూ.18లక్షల నిధు లతో కొనుగోలు చేసిన అంతిమయాత్ర (అఖరి సఫర్) వాహనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, కమిషనర్ రాజు, మైనార్టీ సంక్షేమాధికారి కలీం పాల్గొన్నారు.

**కంది క్యాంపు కార్యాలయం ప్రారంభం...**

తన సొంత స్థలంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తుండటం హర్షనీయమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి బేల మండల కేంద్రంలో నిర్మించనున్న క్యాంపు కార్యాలయానికి శుక్రవారం భూమిపూజ చేశారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు.



## మాస్టర్ చెఫ్ పోటీల్లో రన్నరప్‌గా తల్లీకూతుళ్లు



**మంచిర్యాల, మార్చి 6 (ప్రభాత సమాచారం)** మంచిర్యాలకు చెందిన తల్లీకూతుళ్లు రాచకొండ చందన, సాయిశ్రీ సోనీ టీవీలో ప్రసారం అవుతున్న మాస్టర్ చెఫ్ ఇండియా జోడి 10 సీజన్‌లో రన్నరప్‌గా నిలిచారు. శుక్రవారం జరిగిన ఫైనల్లో మహారాష్ట్రకు చెందిన జోడితో తలపడి అందరి ప్రశంసలు అందుకున్నారు. మంచిర్యాలలో నివాసం ఉంటున్న రాచకొండ రవిచందర్, చందన దంపతుల కూతురు సాయిశ్రీ బీటెక్ చదివినా వంటలపై ఉన్న ఆసక్తి, అభిరుచితో తెలుగు మాస్టర్ చెఫ్ సీజన్–1లో పాల్గొని టాప్ 6 సెమీఫైనల్ వరకు చేరింది. తెలుగు రాష్ట్రాల నుంచి మొదటి జోడి దేశవ్యాప్తంగా కొన్ని వందల మంది మాస్టర్ చెఫ్ కార్యక్రమానికి హాజరయ్యారు. టాప్ 25లో తల్లీకూతుళ్లు చందన, సాయిశ్రీ ఎంపికై టాప్ 12లో కొనసాగుతూ తెలుగు రాష్ట్రాల నుంచి మాస్టర్ చెఫ్ ఇండియాలో పాల్గొన్న మొదటి జోడిగా చరిత్ర సృష్టించారు. తెలంగాణ వంటకాల సంస్కృతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. టాప్–12 జోడిల్లో ప్రతిభను కనబరిచి ఫైనల్‌కు చేరినా రన్నరప్‌గా నిలిచి రూ.5 లక్షల పారితోషికం అందుకున్నారు. ఫైనల్ శుక్రవారం రాత్రి సోనిలో ప్రసారం కావడంతో ప్రశంసలు అందుకుంటున్నారు.



## పెన్ గంగ తీరంలో పులి

**తాంసి, మార్చి 6 (ప్రభాత సమాచారం)** మండలంలోని పెన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలకు పులి టెన్షన్ పట్టుకుంది. పులి సంచారంతో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. నాలుగు నెలలుగా భీంపూర్‌లోని ఆయా గ్రామాల శివారుల్లో తరచూ పులి సంచరిస్తోంది. దీంతో ఎటువైపు నుంచి పులి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. పంటచేలకు వెళ్లేందుకు రైతులు, కూలీలు జంకుతున్నారు. నెలక్రితం గొల్లఘాట్ శివారులో పులి ఎద్దుపై దాడి చేసి హతమార్చింది. తాజాగా మళ్లీ గొల్లఘాట్ శివారులోని పంటచేలలో పులి సంచరిస్తున్నట్లు దాని పాదముద్రలు గుర్తించిన రైతులు తెలిపారు. నెలక్రితం పులి సంచరించడంతో ఆందోళనకు గురైన ప్రజలు అది వెళ్లిపోయిందనుకునేలోపే మళ్లీ రైతులకు పాదముద్రలు కనిపించాయి. దీంతో పులి ఇక్కడే సంచరిస్తున్నట్లు నిర్ధారణైంది. నదీ పరీవాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు, రైతులు, కూలీలు పులి భయంతో వణికిపోతున్నారు. పంటచేలకు పనులకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. పులి వరుసగా ఇక్కడే సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎటు నుంచి వస్తుందోనని ఆందోళనకు గురవుతున్నారు.

**కొన్ని నెలలుగా ఇక్కడే..**

మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి వచ్చిన పులి నాలుగు నెలలుగా ఇక్కడే తిష్ట వేసి నట్లు తెలుస్తోంది. గత డిసెంబర్‌లో ఇటు వైపు వచ్చిన పులి ఇక్కడే పెన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లో సంచరిస్తోంది. పులి సంచారాన్ని అధికారులు గోప్యంగా ఉంచుతూ దాని కదలికలను ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తున్నారు. కానీ, గత నెల 3న పులి ఎద్దుపై దాడి చేసి హతమార్చడంతో అది సంచరిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇక్కడే ఉన్న పులి తరచూ ఆయా గ్రామాల శివారులోని పంటచేలలో సంచరిస్తూ రైతులకు కనిపిస్తోంది. మండలంలోని గొల్లఘాట్, తాంసి(కే), పిప్పల్ కోటితో పాటు గుంజాల శివారులో తరచూ సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. వారం రోజులకు ఒకచోట పులి కనిపిస్తుండంతో రైతులు భయాందోళన చెందుతున్నారు.

## ముగ్గురు సైబర్ నేరగాళ్ల రిమాండ్

**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ సీఐ రాగరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన మేడిచెల్మ రాజేందర్, మరో ఇద్దరు నిందితులు పెట్ల అక్షయ్, పేరాల రాజవర్ధన్ ఫేక్ డాక్యుమెంట్లతో కెనరా, సిటీ యూనియన్ బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలు తెరిచారు. రాజేందర్ సైబర్ నేరగాళ్లతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. వీరి ఖాతాల్లో డబ్బులు జమ చేయించే వాడు. ఇందుకుగాను వీరికి కమీషన్ ఇచ్చేవాడు. వీరు ఆ డబ్బులను రాజేందర్ ఖాతాల్లోకి పంపేవారు. వీరి ఖాతాలకు దాదాపు 140 లింక్లున్నట్లు సీఐ వెల్లడించారు. వీరి వ్యవ హారాలపై స్టేట్ క్రైమ్ రిపోర్ట్ బ్యూరో పోలీసులకు అనుమానం రావడంతో జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సీఐ విచారణ చేపట్టి వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఎవరూ ఖాతాలు ఇవ్వవద్దని, ఫేక్ డాక్యుమెంట్లతో ఖాతాలు తెరిస్తే కేసులు నమోదై జైలు పాలవుతారన్నారు.









# కష్టపడి చదివి.. ఉన్నత శిఖరాలు అధిరోహించాలి!

- ఆదిలాబాద్‌లో రూ. 4.90 కోట్లతో నిర్మించిన బాలికల గురుకుల భవనం ప్రారంభం..
- విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట
- క్రీడల ప్రోత్సాహానికి అదనంగా నిధుల మంజూరు
- నిరుపేదలకు నాణ్యమైన విద్యే సర్కారు లక్ష్యం..
- అధునాతన భవనాన్ని ప్రారంభించిన ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు
- భవన సముదాయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచన

**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4.90 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా గురుకులాలను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని మంత్రి ఆకాంక్షించారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన భవన సముదాయాన్ని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తుందని, అందుకోసం ప్రత్యేకంగా 25 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యా వికాసానికి సహకరిస్తున్న ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ఎంపీ గోడెం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీ రావ్ పాటిల్, ఆర్డీఓ స్రవంతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# అరుదైన పక్షులు.. సుందర దృశ్యాలు..!






కాలం ఎదైనా కూడా ఆయన కెమెరా క్లిక్ మంటుంది.. అక్కడ కనిపిస్తున్న దృశ్యాలు వీక్షకులను కనవిందు చేస్తున్నాయి.. ముఖ్యంగా ఎటు చూసి అరుదైన పక్షులతో అభయారణ్యం కనువిందులు చేస్తోంది. దట్టమైన అడవులు.. ఆ అడవుల్లో స్వేచ్ఛగా విహారించే లేళ్ళు, దుప్పులు, ఇతర వన్యప్రాణులు, కిలకిలరావాలు చేస్తూ రకరకాల పక్షులు ఆకాశంలో ఎగురుతూ, కుంటలు, చెరువులు, చెట్ల కొమ్మలపై వాలుతూ రకరకాల పక్షులు కనివిందుచేస్తూ.. వచ్చిపోయే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. తాజాగా అడవుల జిల్లాగా పేరుగాంచిన ఆదిలాబాద్ జిల్లాలో నైజీరియా, సౌత్ ఆఫ్రికా, ఇండోనేసియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ తదితర దేశాలకు చెందిన వివిధ రకరకాల వలస పక్షులు చేరి ఇక్కడి అడవులకు కొత్త అందాలను అద్దుతున్నాయి. వన్య ప్రాణులకు ఆవాసమైన నిర్మల్ జిల్లా కడెం అడవులు ప్రస్తుతం పక్షులకు విడిదిగా మారింది. చాలా దూర ప్రాంతాల నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన పలు రకాల పక్షులు శీతాకాలం విడిది కోసం ఇక్కడికి వస్తున్నాయి. ప్రకృతి ప్రేమికులను ఈ పక్షులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ దృశ్యాలను ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ తన కెమెరాలో బంధించాడు.





# ఉట్నూర్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్





**ఉట్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ జామ మస్జిద్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో, చేస్తున్న ప్రార్థనలు సుఖ సంతోషాలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన బాల్క సుమన్

## ఎన్నికల్లో సమర్ధవంతంగా పనిచేసి మెజార్టీ సభ్యులను గెలిపించు కున్నందుకు, బాల్కసుమన్‌ను అభినందించిన కేసీఆర్



**మంచిర్యాల, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శుక్రవారం కలిశారు. ఇటీవల క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన బాల్క సుమన్ తొలిసారి కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నికల్లో ఎంతో ధైర్యంగా, సమర్ధవంతంగా పనిచేసి మెజారిటీ సభ్యులను గెలిపించు కున్నందుకు, కాంగ్రెస్ దౌర్జన్యాలను తిప్పికొట్టినందుకు బాల్కసుమన్‌ను అభినందించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతుంది. మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరింపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. ఇక సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనమే అన్న తరుణంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, మంత్రి వివేక్, ఎంపీ పోలీసుల సహకారంతో అడ్డుపడుతూ వచ్చారు. చివరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలులు పెట్టారు.సుమారు 16 రోజుల పాటు బెయిల్ దొరకకుండా అడ్డుపడ్డారు. రెండు రోజుల క్రితం జైలు నుంచి బయటకు వచ్చిన బాల్కసుమన్ నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

**హైకోర్టు ఆదేశాలు ..**

ఇదిలా ఉండగా మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు మూడు వారాల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇబ్రహీంపట్నం తరహాలోనే క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలని స్పష్టం చేసింది.



# నిబంధనల మేరకే యాష్ రవాణా

## వివిధ విభాగాల్లో 53 అవార్డులు..
## ప్లాంట్ అభివృద్ధిని ఓర్వలేని తప్పుడు ఆరోపణలు
## అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు..
## ఎస్టీపీపీ జీఎం నరసింహారావు

**జైపూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ఎస్టీపీపీలో నిబంధనల మేరకే యాష్ రవాణా జరుగుతుందని ఎస్టీపీపీ జీఎం నరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్టీపీపీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాష్ డిస్పోజల్ ప్రక్రియ పూర్తిగా కార్పొరేట్ నిబంధనలు, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఫారెస్ట్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫ్లై యాష్‌ను ఈ ఆక్షన్ ద్వారా టన్నుకు రూ. 10 చొప్పున 2.10 లక్షల టన్నులు డీఆర్‌కే ఎర్త్‌మూవర్స్‌కు కేటాయించామని, మిగిలిన 90 వేల టన్నుల కోసం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ద్వారా (ఈవోఐ)24 పరిశ్రమలకు అవకాశం కల్పించామన్నారు. ఇందులో శ్రీసాయి ఐఎస్‌బీ బ్రిక్స్, ఎస్ఆర్ఆర్ బ్రిక్స్ సంస్థలు ముందుకు రావడంతో వారికి యాష్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ప్లాంట్‌కు వివిధ విభాగాల్లో 53 అవార్డులు లభించాయని, ప్లాంట్ అభివృద్ధిని ఓర్వలేని కొందరు వ్యక్తులు సంస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు మదన్ మోహన్, కిరణ్‌బాబు, స్వామిరాజు, వాసుదేవమూర్తి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను
# కలిసిన ఉట్నూర్ ఏఎస్పీ రిత్విక్ సాయి

**ఉట్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ నూతన ఏఎస్పీగా నియమితులైన రిత్విక్ సాయి శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన ఏఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.



# ఐటీడీఏ పీవీటిజీ ఏపీవోగా ఆత్రం భాస్కర్

**ఉట్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**



ఐటిడిఏలో ఖాళీగా ఉన్న పీవీటీజీ ఏపీవోగా ఆత్రం భాస్కర్ నియమితుల య్యారు. ఏపీవోగా గతంలో విధులు నిర్వహించడంతో రెండవసారి ఏపీ హోగా నియమిస్తూ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం ఏపీఓగా ఆయన బాధ్యతలు చేపట్టారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఉట్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శుక్రవారం పలు మండలాల్లో షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇంద్రవెల్లి మండలానికి చెందిన 56 మంది, సిరికొండ మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. అనంతరం హార్టీకల్చర్ శాఖ అధ్వర్యంలో 40 మంది రైతులకు పొలాల్లో ఉపయోగించే సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని ఆయన సూచించారు.

